క్లుప్తంగా

దేవాలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న సంపత్

కొండపాక(గజ్వేల్): బొబ్బాయిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కన్నెమైన సంపత్ యాదవ్ జంగారెడ్డిపల్లిలో నిర్మించే కోదండ రామస్వామి దేవాలయానికి శుక్రవారం రూ.51,116లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమార్, కొండయ్య, నర్సింలు, పుల్లూరి ప్రవీణ్, కన్నెమైన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గింజనూ కొనుగోలు చేస్తాం



కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ సారయ్య

నంగునూరు(సిద్దిపేట): రైతులు పండించిన ప్రతీ గింజను ఐకేపీ, పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోలు చేస్తామని ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. శుక్రవారం పాలమాకుల, రాజగోపాల్‌పేట, ముండ్రాయి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి వివరాలు సేకరించారు. అనంతరం సారయ్య మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 87,190 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఆయన వెంట సర్పంచ్ కమలాకర్‌రెడ్డి, కమాల్‌షరీఫ్, రాజుగౌడ్, చందు, ఇజారొద్దీన్, కనకరాజు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

హుస్నాబాద్: పార్థివ దేహాలను తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు శుక్రవారం అవయవ దాతల సంఘం జిల్లా శాఖ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. నేత్ర అవయవ, శరీరదాతలను ప్రభుత్వం ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబులెన్స్ సౌకర్యం విషయంలో మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతంలో నేత్ర అవయవ, శరీరదానానికి ముందుకు వచ్చిన 50 మంది దాతలకు కాకతీయ మెడికల్ కళాశాల వారు అందించే ధ్రువీకరణ పత్రాలు అందించి దాతలను సత్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేత్ర అవయవ, శరీరదాతల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు బూట్ల రాజమల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజేందర్, పట్టణ అధ్యక్షుడు వంగ రాజు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు




సిద్దిపేటరూరల్: బొడ్రాయి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లూరులో ఘనంగా బోనాలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. 3 రోజుల నుంచి జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా నూతన పోచమ్మ ఆలయం, బొడ్రాయి ప్రతిష్ఠ చేపట్టారు. సర్పంచ్ నరేశ్ పాల్గొన్నారు.

పాలిసెట్‌లో 54వ ర్యాంకు

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన తాడూరి రోహిణి నక్షత్రకు శుక్రవారం వెలువడిన పాలిసెట్‌లో రాష్ట్ర స్థాయిలో 54వ ర్యాంక్ సాధించింది. ఎంబైపీసీలో 54వ ర్యాంకు సాధిచడంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రోహిణిని అబినందించారు.

గ్రామాల్లో విద్యార్థి సమ్మేళనాలు



నియామకపత్రం అందజేస్తున్న రాజు

చిన్నకోడూరు(సిద్దిపేట): బీఆర్ఎస్వీ బలోపేతానికి ప్రతి గ్రామంలో విద్యార్థి సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గుజ్జ రాజు అన్నారు. శుక్రవారం అనంతసాగర్, సికింద్లాపూర్ గ్రామాల్లో విద్యార్థి సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి విద్యార్థి సైనికునిలా పని చేయాలన్నారు. సర్పంచ్‌లు చామకూర విజయ లింగం, జయవర్ధన్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, లింగం పాల్గొన్నారు.

పల్లెల ముంగిటకే వైద్య సేవలు

- రూ.2 కోట్ల వ్యయంతో ఆస్పత్రి నిర్మాణ పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్: పల్లెల ముంగిటకు వైద్య సేవలు తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మీర్జాపూర్‌లో రూ.2 కోట్ల వ్యయంతో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మార్చనున్నామన్నారు. ఈ క్రమంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గిరిజన ప్రాంతాలకు విస్తరింపచేయనున్నట్లు చెప్పారు. మహిళల ఆరోగ్య దృష్ట్యా సీఎం కేసీఆర్ ఆరోగ్య మహిళ పేరుతో ప్రతి మంగళవారం మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనితిరుపతిరెడ్డి, అక్కన్నపేట జెడ్పీటీసీ భూక్యా మంగ, సర్పంచ్‌లు తరాల లత, రజిత, వంగ విజయలక్ష్మీ వెంకట్రామిరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సౌమ్య, డాక్టర్ నిఖిత, పాల్గొన్నారు.



భవన నిర్మాణానికి శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

రైతుల సంక్షేమమే ధ్యేయం

హుస్నాబాద్: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ నుంచి చిగురుమామిడి మండలానికి ప్యాడిక్లినర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో చిగురుమామిడి మండలం ఉందన్నారు. పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలకు 12 ప్యాడిక్లీనర్స్ మిషన్లు, 168 టార్పాలిన్లు, ఐకేపీ సెంటర్లకు 3 ప్యాడిక్లీనర్ మిషన్లు, 42 టార్పాలిన్లు, డీసీఎం సెంటర్లకు 5 ప్యాడిక్లీనర్ మిషన్లు, 70 టార్పాలిన్లు, ఆయా సెంటర్ల నిర్వాహకులకు అందజేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అక్కన్నపేట మండలానికి సబ్ మార్కెట్ యార్డ్ మంజూరైందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన తిరుపతి రెడ్డి, వైస్ చైర్ పర్సన్ రజిత, చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

అక్కన్నపేట(హుస్నాబాద్): రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతీ ఇంటా మేనమామ కట్నంగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ కింద రూ.1,00,116 ఇస్తున్నారన్నారు. గత ప్రభుత్వం కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ్‌కుమార్, ఎంపీపీ మాలోతు లక్ష్మీ, జెడ్పీటీసీ భూక్యా మంగ, మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.



అక్కన్నపేటలో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

కొనసాగుతున్న వీఓఏల నిరసన



కొండపాకలోని రోడ్లను ఊడ్చుతూ నిరసన తెలుపుతున్న వీఓఏలు

కొండపాక(గజ్వేల్): మండలంలోని ఐకేపీ కార్యాలయం వద్ద వీఓఏలు శుక్రవారం కూడా నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా డబ్లుకార్ శంకర్, దొమ్మాట యాదయ్య, నాగలక్ష్మిలు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య, లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

దుబ్బాక: ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని 2వ వార్డు కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్‌పరిధిలోని చెల్లాపూర్ 2వ వార్డులో పైలేరియా వ్యాధి గ్రస్తులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి 3 నెలలకొకసారి ప్రభుత్వం కిట్లను పంపిణీ చేస్తుందన్నారు. ఆశ వర్కర్లు నీరజా, సుమలత, శోభ, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్‌లో

దుబ్బాకరూరల్: చీకోడ్ గ్రామంలో పైలేరియా వ్యాధి గ్రస్తులకు కిట్లు పంపిణీ చేశారు.మొర్బిడిటి మేనేజ్‌మెంట్ అండ్ డిసెబిలిటి ప్రివెన్షన్ కిట్‌ే పేరుతో రోజు వాడే మెడిసిన్, సబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఏఎన్ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.



పైలేరియా కిట్లను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ దేవలక్ష్మి

పాఠశాలలకు పూర్వ వైభవం



వినతిపత్రం అందిస్తున్న సీసీఆర్ సభ్యులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా సీసీఆర్ సంస్థ జాతీయ ఎడ్యుకేషన్ మిషన్ ప్రారంభించిందని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు గుండ్ల శివచంద్రం అన్నారు. జాతీయ ఎడ్యుకేషన్ మిషన్‌లో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వివిధ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంస్థ సెంట్రల్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ సాజిద్‌తో కలిసి మాట్లాడారు. భారతదేశంలో విద్యా, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. జిల్లా మీడియా ఇంచార్జ్ ఇలియసుద్దీన్, తుమ్మ రాజు, తుమ్మ మధు తదితరులు పాల్గొన్నారు.

అన్ని సౌకర్యాలతో కొనుగోలు కేంద్రాలు

రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

వర్గల్(గజ్వేల్): దేశంలోనే ఎక్కడలేని విధంగా రైతు ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని రాష్ట్ర అటవీఅభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌదరిపల్లిలో ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దళారుల బారిన పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలన్నారు.

కంటి వెలుగు..

శాకారంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కంటివెలుగు ప్రారంభించారు. అంధత్వ నివారణకు తెలంగాణ సర్కార్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వేలూరులో రైతు సేవాకేంద్రం..

రైతు ప్రయోజనాలు లక్ష్యంగా వేలూరులో డీసీఎంఎస్ రైతు సేవాకేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ నిర్దేశిత ధరలకే ఎరువులు, రాయితీ విత్తనాలు ఈ కేంద్రం ద్వారా రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు.

ఆలయాలకు వితరణ

చౌదరిపల్లి పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.50,000, శాకారం పెద్దమ్మ తల్లి ఆలయానికి రూ.50,000 విరాళంగా అందజేశారు. శాకారంలో ఇటీవల విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు కాలిపోయిన బాధితురాలు సుశీలను పరామర్శించి ఆమెకు రూ.10,000 సాయం అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బాలూయాదవ్, ఎంపీపీ లతరమేశ్‌గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.



శాకారంలో కంటివెలుగు శిబిరం ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

నాణ్యమైన వైద్యం అందించాలి

మద్దూరు ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్యం అందించాలని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర జన ఆరోగ్య సమితిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా వైద్యం కోసం అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిల్లో నాణ్యమైన వైద్యం అందకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వెచ్చించేవారన్నారు. కానీ నేడు ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా తయారైందన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి

మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యత

సిద్దిపేటజోన్: మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యతగా భావించాలని మునిసిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు పిలుపునిచ్చారు. పట్టణంలో కోమటి చెరువు వద్ద హరిత శుక్రవారం సందర్భంగా మొక్కలకు నీరు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో చోటు చేసుకుంటున్న అనూహ్య మార్పులకు అటవీ సంపద అంతరించి పోవడమేనన్నారు. మొక్కల పెంపకంతో వాతావరణ సమతుల్యాన్ని కాపాడొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాయి, మల్లికార్జున్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలకు నీరు పెడుతున్న మాజీ చైర్మన్ రాజనర్స్

బీఆర్ఎస్ యూత్ కమిటీ

దుబ్బాకరూరల్: అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేట బీఆర్ఎస్ యూత్ కమిటీని ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా కాకి గణేశ్, ఉపాధ్యక్షుడిగా యాదగిరి, స్వామి, ప్రధాన కార్యదర్శిగా సాయికృష్ణలు నియమితులయ్యారు. సోషల్‌మీడియా అధ్యక్షుడిగా ఎర్రోళ్ల రాజు, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, స్వామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాకి కొండల్‌ను ఎన్నుకున్నారు. విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా నవీన్, ఉపాధ్యక్షుడిగా భాను, నాగరాజు, నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **స్నేహ భావం చాటుదాం**

నంగునూరు(సిద్దిపేట): కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా 5కే రన్‌లో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని స్నేహ భావం చాటాలని ఎస్ఐ రాజుగౌడ్ తెలిపారు. శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ రాజగోపాల్‌పేట పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 5 గంటలకు నంగునూరు నుంచి మగ్దుంపూర్ వరకు నిర్వహిస్తామన్నారు.

◆ **క్రియాశీలకంగా పనిచేయాలి**

తొగుట(దుబ్బాక): దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకునేందుకు యువత క్రియాశీలకంగా పనిచేయాలని పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గుడికందుల, గోవర్ధనగిరి గ్రామాల్లో బీఆర్ఎస్ అనుబంధ విభాగాల కమిటీలను శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లం, ఉప సర్పంచ్ సురేష్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు భైరాగౌడ్, అనిల్ కుమార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ గౌడ్, యూత్ నాయకులు సురేష్‌గౌడ్, పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ**

తొగుట(దుబ్బాక): బండారుపల్లిలో గురువారం రాత్రి పోలీసులు కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొగుట ఎస్ఐ కర్ణాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేందుకు కమిషనర్ ఉచితంగా శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. నిరుద్యోగులు సీసీ కెమెరాల రిపేరు, మెంటెనెన్స్, ఏసీ రిఫ్రిజిరేటర్ల రిపేరు మెంటెనెన్స్‌లో శిక్షణ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారదరఘోత్తంరెడ్డి, ఉప సర్పంచ్ రమేశ్ పాల్గొన్నారు.

◆ **'కాంగ్రెస్, బీజేపీల అడ్రస్ గల్లంతే'**

దుబ్బాకటౌన్: దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీల అడ్రస్ గల్లంతేనని బీఆర్ఎస్వీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి పాపని సురేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం భూంపల్లి–అక్బర్‌పేట మండలం పోతారెడ్డిపేటలో బీఆర్ఎస్వీ, యువత, సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేశారు. యువత అధ్యక్షుడిగా కాకి గణేష్, ఉపాధ్యక్షుడిగా యాదగిరి, స్వామి, సాయికృష్ణలను సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఎర్రోల్ల రాజు, ఉపాధ్యక్షుడిగా బండి శ్రీనివాస్‌గౌడ్, స్వామిరెడ్డి, కొండల్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా నవీన్, ఉపాధ్యక్షుడిగా భాను, నాగరాజు, నవీన్‌లను ఎన్నుకున్నారు.



◆ **అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు**

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరులోని రైతు ఆగ్రో సేవా కేంద్రంలో పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి జయంత్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 65 శాతం సబ్సిడీపై అందించే విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

◆ **యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నియామకం**

కోహెడ(హుస్నాబాద్): కోహెడ మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా చెంచల్‌చెర్వుపల్లికి చెందిన ఎల్లాబోయిన శ్రీకాంత్‌కు మండలాధ్యక్షుడు దూలం శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. బాలకిషన్, శ్రీనివాస్, చందు, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థిక సాయం**

దుబ్బాక: రాయపోల్ మండలం టెంకంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జోగు స్వామి తల్లి జోగు సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

◆ **అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుదాం**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుదామని మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు.

◆ **జెడ్పీటీసీని పరామర్శించిన యాదవరెడ్డి**

దుబ్బాకరూరల్: జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి మాతృమూర్తి రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి తిమ్మాపూర్‌లో అతణ్ని పరామర్శించి ఓదార్చారు. జెడ్పీటీసీలు మల్లేశం, కొండల్‌రెడ్డి, వంశీకృష్ణగౌడ్, భైరగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

◆ **పనులను త్వరితగతిన పూర్తిచేయాలి**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని 'గడా' ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి సూచించారు. పట్టణంలోని 12వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు.

◆ **విరాళం అందజేత**



గజ్వేల్‌రూరల్: గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని జేఎస్ఆర్ పరిశ్రమ యజమాని జిన్న శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అక్కారం గ్రామంలో చేపడుతున్న దుర్గామాత ఆలయ నిర్మాణానికి సర్పంచ్ బాల్‌చంద్రం ఆధ్వర్యంలో రూ. 2లక్షల విరాళం అందజేశారు. ప్రభాకర్‌రెడ్డి, బాలకిషన్, శ్రీనివాస్, గొల్లమల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

◆ **మెడిసిన్‌లో సత్తా చాటిన విద్యార్థి**

గజ్వేల్‌రూరల్: మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి అభిఘ్న ఇటీవల విడుదలైన ఎంసెట్ ఫలితాల్లో సత్తా చాటింది. పట్టణంలోని గీతాంజలి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో అభిఘ్న 989 మార్కులను సాధించి, ఎంసెట్ మెడికల్ విభాగంలో 4120వ ర్యాంక్ పొందడం పట్ల ఆ కళాశాల ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు.

◆ **పల్లెప్రగతిపై షార్ట్‌ఫిలిం**

సిద్దిపేటరూరల్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ముందు ఉన్న పరిస్థితులు, అనంతరం పల్లెల్లో జరిగిన మార్పులు, అభివృద్ధిపై శుక్రవారం ఇర్కోడ్‌లో షార్ట్‌ఫిలిం చిత్రీకరించారు. గ్రామంలో ఇంటింటి నుంచి తడి పొడి చెత్త సేకరణ, ట్రాక్టర్ వినియోగం, బహిరంగ మలవిసర్జన నిషేధం, వర్మికంపోస్టు ఎరువు తదితర అంశాలపై వివరంగా చిత్రీకరించారు.

◆ **మార్కండేయ పద్మశాలి కార్యవర్గం ఏకగ్రీవం**

కొండపాక(గజ్వేల్): దుద్దెడలో మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవమైంది. అధ్యక్షుడు బొజ్జ మహాదేవ్, ఉపాధ్యక్షుడు వడ్లకొండ శ్రీహరి, ప్రధాన కార్యదర్శి చిలగాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వైద్యుల లక్ష్మీనారాయణ, కోశాధికారి వడ్లకొండ వాసుదేవ్, సలహాదారులు వడ్లకొండ శ్రీనివాస్, బొజ్జ చక్రధర్, వడ్లకొండ పెద్ద శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బింగి భిక్షపతి, కుచన్ రాములు, బింగి వేణులు ఎన్నికయ్యారు.